



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 25 మార్చి 2025 4 పేజీలు

# బాన్సువాడ బిఆర్ఎస్ అడ్డ

## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## - ఇఫ్తార్ విందులో పాల్గొన్న కవిత, బాజిరెడ్డి

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ బిఆర్ఎస్ అడ్డ అని.. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, ఫిజ్ రిమాయింట్, లక్ష రూపాయలు, తులం బంగారం సాది ముభారక్‌లో ఇస్తామని, రెండు వేల పించన్ నాలుగు వేలు ఏమైందని పోచారం శ్రీనివాసరెడ్డిని నిలదీయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బాన్సువాడ పట్టణంలోని జామియా మజీద్ ఆవరణలో బిఆర్ ఎస్ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఏర్పాటు చేసిన (మిగతా 2లో)





## మాదక ద్రవ్యాల నిర్మూలనకు

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**- మాదకద్రవ్యాల నిర్మూలనకై వాలు పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల ప్రభావానికి జిల్లా ప్రజలు దూరంగా ఉండేలా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య,ఎక్సైజ్, వ్యవసాయ, డ్రాగ్స్ నియంత్రణ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్స్



కమిటీలను వేయడం జరిగిందని అదే విధంగా పాఠశాలలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, (మిగతా 2లో)




## చీమలగుట్టలో

# చిరుత పులి...

## - పనిచేయకుండా వెనుతిరిగిన ఉపాధి హామీ కూలీలు..

**సూర్య- నవీపేట్:**

మండలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. కమలాపూర్ గ్రామానికి చెందిన 40 మంది ఉపాధి హామీ కూలీలు రోజు మాదిరిగా సోమవారం ఉదయం అంకాలమ్మ గుడి ప్రక్కనే గల చీమల గుట్టకు ఉపాధి హామీ పనులు చేస్తుండగా చిరుత పులి కనిపించిందని చిరుతను చూసి భయాందోళనకు గురై పని చేయకుండానే వెనుదిరిగినట్టు కూలీలు తెలిపారు. విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఎస్సై వినయ్ కుమార్ కు తెలుపగా తను అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినట్టు తెలిపారు. మండలంలో చిరుత పులులు కలవరపాటుకు గురిచేసిన ఘటనలు జగ్గారావు ఫారం వద్ద రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి, రెడ్డి ఫారం ఇటుక బట్టీల వద్ద కుక్కపై దాడి. అబ్బాపూర్ (ఎం)లో మూడుసార్లు గొర్రెలు, ఆవుదూడలపై దాడి. యంచ, అల్జాపూర్ గ్రామాల మధ్య గుట్టకు బోనులో చిక్కడం. ఈనెల 10న అల్జాపూర్ శివారులో చిరుత పులి పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఇలా మండలంలో వరుస ఘటనలు జరుగుతున్నప్పటికీ అటవీశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



చిరుత పులి ఫైల్ ఫోటో


## బెట్టింగ్ యాప్ ఓనర్లపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బెట్టింగ్ యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా పెరిగాయి అన్నారు. అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు తెలియ జేసారు. యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్నా కథనాలపై విచారణ జరపాల న్నారు. ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకో వడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దోషులను వదిలేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు (మిగతా 2లో)




# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## - ప్రజావాణికి 82 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్‌లకు విన్నవిస్తూ (మిగతా 2లో)



# మహనీయులను అవమానిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సూర్య,భీమ్‌గల్**

స్వాతంత్ర సమరయోధులను అవమానిస్తూ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బి.జే.పీ సర్కార్ ప్రవర్తిస్తుందని శాసనమండలి సభ్యుడు బల్మూర్ వెంకట్ అన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ సమావేశానికి రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ తో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీ తో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్




అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం, ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశ్యంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు, కావున గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలి అని సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బిజెపి పార్టీ చేస్తున్న అరాచక పాలనను రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోధిరే స్వామి, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జే జే నర్సయ్య, ఎస్సి,ఎస్టీ సెల్ అధ్యక్షులు పర్స అనంత రావు, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చరణ్ గౌడ్,సీనియర్ నాయకులు మల్లెల లక్షణ్, తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా

### - క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.. జిల్లా వైద్యశాఖ అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సేవాది నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం రోజున ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ప్రతి క్షయ వ్యాధిగ్రస్తునికి విధిగా మందులు అందించడం జరుగుతుందని క్షయ పోషణ భత్యం అందేలా







చూడాలని గ్రామ గ్రామంలో క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని ఎంతైనా అవసరం ఉందని అన్నారు తప్పనిసరిగా క్షయ వ్యాధి దూరమవుతుందని దీనిలో భయపడవలసిన అవసరమే లేదని ఆయన తెలిపారు. ఏ వ్యాధికి మందులు వాడితే తప్పనిసరిగా నేమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ క్షయ వ్యాధి పట్ల మెరుగైన సేవలు చేసిన వారికి జ్ఞాపకాలను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డెమో అర్ వేణుగోపాల్ మాట్లాడుతూ మనందరి పంట టీబీ పంత చెరువుగని ద్వేషించడం కానీ క్షయా రోగిని కాదు క్షయ వ్యాధి వ్యక్తిగత సమస్య కాదని వ్యాప్తి సామాజిక సమస్య కావున మనందరం క్షయ వ్యాధిని మన జీవితం నిర్మూలించడమే జీవిత ఆశయమని ఆయన తెలిపారు డెమో ఆర్ వేణుగోపాల్ టీబీ పై సిబ్బంది మరియు అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధికా రాణి డాక్టర్ శిరీష ఇవి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండకు 10 కంప్యూటర్లు మంజూరు

**సూర్య బాల్కొండ**




పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశంతో మొదటి విడతలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ పీఎంశ్రీ పాఠశాలకు పది డెస్క్ టాప్ కంప్యూటర్లు, ఒక ప్రింటర్, పది హెడ్ ఫోన్స్, 2 కేవీ ఇన్వర్టర్ల చొప్పున ( సుమారు 7 లక్షల విలువ గల) సామాగ్రి పాఠశాలకు సోమవారం రావడం జరిగింది .పాఠశాలలో కంప్యూటర్ విద్య విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనీ ఇంటర్నెట్ తో కూడిన కంప్యూటర్ అనేది విద్యార్థులు కొత్త నైపుణ్యాలు, ప్రస్తుత పాఠాల అధునాతన వెర్షన్ను నేర్చుకోవడానికి దోహద పడనుందనీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు ఆయనతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా ఉపవైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జిల్లా ఉపవైద్యాధికారి ప్రభు కిరణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులకు వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేపట్టాలని, ప్రతి ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఆరోగ్య ఉప కేంద్రాలలో ఎం.ఎల్.హెచ్.పి లు అందు బాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యెమీమా, డాక్టర్లు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకట రమణ, ఎం.ఎల్.హెచ్.పి ప్రశాంత్, అంకిత తదితరులు పాల్గొన్నారు.

## రేపు పెద్దమల్లారెడ్డి గ్రామంలో తైబజార్ వేలం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన తైబజార్ వేలంపాట రేపు బుధవారం నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి లక్ష్మీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రత్యేక అధికారి ఆనందం సమక్షంలో ఉదయం 10 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 2025–26 సంవత్సరానికి గాను తైబజార్ వేలం పాట వేయడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు సకాలంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని వేలంపాటలు పాల్గొనాలని ఆమె చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### -లింగంపేట్ ఎంపీడీవో నరేష్


**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఎంపీడీవో నరేష్ లబ్ధిదారులకు సూచించారు. ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు 4 గురికి స్వంత స్థలంలో ఇంటి నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయకుండా నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు తెలిపారు.ఇంటి నిర్మాణ డబ్బులు స్టేజీల ప్రకారం మీ ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు.వీరి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి యాసుబ్,గ్రామస్తులు,ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## డెంగీ వ్యాధి సోకి యువతి మృతి.

**సూర్య- మోపాల్**



నిజమాబాద్ జిల్లా, మోపాల్, మండల్, నర్సింగ్ పల్లి గ్రామంలో డెంగీ సోకి యువతి మృతి కల కలం రేపింది. వివరాల్లోకి వెళ్ళితే, నర్సింగ్ పల్లికి చెందిన ఎల్లుల్ల స్ఫూర్తి (21)తో పాటు ఆమె తల్లి స్వప్న ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. వారిని కుటుంబ సభ్యులు నిజమాబాద్ లోని ఓ ప్రయివేట్ అస్పత్రికి తరలించాగా స్వప్న కోలుకుంది. స్ఫూర్తి కి మాత్రం డెంగీ కారణంగా రోజు రోజుకు ప్లేట్ లెట్స్, పడిపోయి పరిస్థితి విషమించింది. దింతో మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ కు తీసుక వెళ్లిన ప్రయోజనం లేకపోయింది. స్ఫూర్తి కన్ను మూసింది. తమ కుటుంబానికి కలిగిన విషాదం ఇంకెవ్వరికి రావద్దని కోరుతూ స్ఫూర్తి ప్లెక్సీలు గ్రామంలో ఏర్పాటు చేసారు.

## ఒకవైపు ఆందోళనలు.. మరోవైపు పోలీసుల కట్టడి

**సూర్య- బిక్కనూర్**



శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున తమ తమ సమస్యలు పరిష్కారం కోసం ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తుండగా, మరోవైపు పోలీసులు ఆందోళనలు చేయకుండా ముందస్తుగా కట్టడి చర్యలు చేపట్టి సఫలం అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల పెల్లిరోజు నుండి మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకోగా, అనంతరం స్కాలర్షిప్ ల మంజూరు విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘ నాయకులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా ముందస్తుగా వారిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే సోమవారం మధ్యాహ్న భోజన నిర్వాహకుల కార్మికులు, ఆశా కార్యకర్తలు తమ సమస్యలపై అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా, ముందస్తుగా ఆదివారం రాత్రి నుండి మధ్యాహ్న భోజన నిర్వాహకులను, ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు కట్టడి చేశారు.

## న్యాయవాది ఎర్రబాపు హత్య హేయమైన చర్య

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది ఈశ్రాయేల్ ఎర్రబాపు దారుణ హత్య చేయడాన్ని తీవ్రంగా గా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హత్యతోనైన న్యాయవాదులు రక్షణ చట్టం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఎర్ర బాపు హత్య న్యాయవాద వృత్తి , న్యాయవ్యస్థల పట్ల చేసిన క్రూరమైన నేర చర్యగా జగన్ పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులు ఇలాంటి దాడులకు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.హత్య సంఘటనపై త్వరితగతిన నేర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్రబాపు కుటుంబానికి న్యాయవాద సమాజం అండగా ఉంటుం దని ఆయన తెలిపారు.హత్యకు పాల్పడిన హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టి చట్ట ప్రకారం శిక్షించే వరకు విశ్రమించబోమని జగన్ పేర్కొన్నారు

## పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

### - మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. సోమవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు అశోక్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా గ్రామ మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్,పార్టీ నాయకులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలు చేసిన

# హెూం మంత్రి అమిత్ షా ను మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ కత్తి వెంకటస్వామి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జై బాపు . జై భీమ్. జై సంవిధాన్. దేశవ్యాప్తంగా ఒక యజ్ఞం లా ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ. సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ అభియాన్. సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి అబ్జర్వర్లుగా కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ . ఓబిసి జాతీయ ఉపాధ్యక్షుడు కత్తివెంకటస్వామి. బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్. కొట్నక తిరుపతి. జుక్కల్. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్ జదవ్. ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాస రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్. జై సంవిధాన్ . అనే కార్యక్రమాన్ని






ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియ జేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హెూం మంత్రి అమిత్ షాను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలనే దే మా ప్రధాన డిమాండ్ జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపు తూ మహాత్మా గాంధీ. అంబేద్కర్. రాజ్యాం గాన్ని .చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేయాలి అలాగే గాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్ర చేపట్టాలి పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం రాజ్యాంగం తీసుకెళ్ళాలి రాజ్యాంగాన్ని రక్షించు కుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకు రావాలని ప్రయత్నిస్తుందన్నారు మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాంధేయ మార్గంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్. పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టాలి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేయాలి అంబేద్కర్ గొప్పత నాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు ఈ కార్యక్ర మంలో పాల్గొనని పనిచేయని పార్టీ నేతలపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ఈ పాదయాత్రలో పాల్గొని ప్రజల బాగోగులు తెలుసుకొని వారి సమస్యలు తీస్తేనే మనం విజయం సాధిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు. గ్రామ అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధం సంస్థ అధ్యక్షులు. మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కౌన్సిలర్లు సర్పంచులు. వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల మహిళా సమాఖ్యలో సమావేశం జరిగింది. మండలంలోని అన్ని గ్రామ సంఘాల పరిధిలో గల చిన్న సంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహించి, పుస్తక నిర్వహణ చేసుకోవాలని సూచించారు. ప్రతి సంఘం నుండి తీసుకునే అప్పులను ఆదాయ అభివృద్ధికి వినియోగించాలని, ఎవరైనా సభ్యులు మొండి బకాయిగా ఉన్న వారినుండి రికవరీ చేయించాల్సిందిగా తెలియజేశారు.మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, చిన్న సంఘ సభ్యులకు రెండు లక్షల రూపాయల బ్యాంకు అప్పు లభిస్తుందని, నిలువ ఉన్నవారికి లోన్ బీమా



అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి ప్రమాద బీమా కూడా అందుబాటులో ఉందని తెలియజే శారు.సంఘంలో ఇంకా సభ్యత్వం పొందని మహిళలను చేర్పించడం ద్వారా సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. న్యూ ఎంటర్‌ప్రైజెస్ ప్రోత్సహించి, పెరటి కోళ్ల పెంపకం, చేపల పెంపకం, గేదెల కొనుగోలు తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. 2024-25 సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 411 సంఘాలకు రూ. 27 కోట్లు 6 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 100% లక్ష్యాన్ని సాధం చేందుకు అందరూ కృషి చేయాలని తెలియ జేశారు. స్కూల్ యూనిఫామ్ టీచింగ్ గురించి కూడా సభ్యులకు అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశ ంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్. లక్ష్మి, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్య, రమేష్, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### - మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, నాగిరెడ్డి పేట్**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు కుంటోళ్ల యాదగిరి మాదిగ అన్నారు.



సోమవారం నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహానికి, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మార్చి 20న నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 30 ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయంలో శాసనసభల్లో బిల్లు ఆమోదం పెట్టారని ఈ నెల నుండి ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేసిన వర్గీకరణతోనే జారీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ల రాజు, సహాయ కార్యదర్శి రాజంపేట రవి, ప్రచార కార్యదర్శి, నాగరాజు, కర్రోల బాబు, రాజగళ్ల పద్మారావు, కర్రోళ్ల రాములు, కరోల శ్రీను, కర్రొల్ల ప్రవీణ్, కరోల్ల పద్మారావు, కుంటోళ్ల సాయిలు, భూమయ్య, కిషన్ తోపాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపేట్ తహసీల్దార్ ను సన్మానించిన నాయక్ పోడ్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ నూతన తహసీల్దార్ సురేష్ ను సోమవారం జిల్లా నాయక్ పోడ్ నాయకులు సన్మానించారు. కామారెడ్డి జిల్లా నాయక్ పోడ్ సేవా సంఘం అధ్యక్షుడు మెట్టు పెంటయ్య



ఆధ్వర్యంలో మండల నాయక్ పోడ్ కులస్తులు తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ ను సన్మానించినవారు నాయక్ పోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట వెంకట్, కామారెడ్డి జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు తడగారి సాయిలు,జిల్లా సాంస్కృతి కార్యదర్శి పుట్ట బాలరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్నపల్లి సాయిలు, జిల్లా సలహాదారులు నూక సిద్ధ రాములు,నాయక్ పోడ్ నాయకులు ముత్యాల అశోక్,కొత్తపల్లి బాలయ్య,నూక లక్ష్మణ్,మేడి సాయిలు,మచ్చ సంజీవులు,నాయకుడు పెద్దలు ఉన్నారు.

## రంజాన్ కిట్లను పంపిణీచేసిన ఎన్.ఆర్.ఐ.

**సూర్య, రాజంపేట**

రాజంపేటలో ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ కిట్లను బల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బల్ల సాయి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా రంజాన్ తోఫా పంపిణీ



జరుగుతోంది. ముస్లింలకు సహాయంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహణ

**సూర్య,బీర్కూర్**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రాథమి క ఆరోగ్య కేంద్రం డాక్టర్ గిరీష్



మాట్లాడుతూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి వయస్సుతో సంబంధం లేకుండా వ్యాధి వచ్చునని అందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహించుకోవడం వల్ల జాగ్రత్తగా ఉండగలుగుతారని ఆయన తెలిపారు. వ్యాధికి సంబంధించిన అనవసరమైనటువంటి అపోహలకు పోకుండా మందులు వాడడం వల్ల వ్యాధి నయమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని ధ్వజ స్తంభం ఏర్పాటు

**సూర్య రెంజల్**

గత మూడు సంవత్సరాల నుండి వివాదాస్పదంలో ఉన్నటువంటి ధ్వజస్తంభం ఏర్పాటు ఎట్టకేలకు హిందు వాహిని ధ్వజ స్తంభాన్ని సోమవారం ఏర్పాటు



చేశారు. ఏంజెల్ మండలంలోని నీల గ్రామ చౌరస్తాలో గల హిందూ వాహిని ధ్వజస్తంభం ఏర్పాటు కొరకు గత మూడు సంవత్సరాల క్రిందట మరో వర్గానికి చెందిన వారు అడ్డుకోవడంతో వాయిదా జరిగింది. మాజీ వైస్ ఎంపీపీ యోగేష్ మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తుల చొరవతో బోధన్ రూరల్ సిఐ విజయబాబు, ఎస్ఐ సాయన్న, పోలీసుల సహకారంతో ఇరు వర్గాలతో మాట్లాడి ఎట్టకేలకు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. హిందు వాహిని కాషాయ జెండా ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి వాహిని సభ్యులు,యువతకు ధన్యవాదాలు తెలిపారు. ధ్వజస్తంభ ఏర్పాట్లు గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**సూర్య రెంజిల్**

నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి చెక్కులను మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒడ్డెన్న మోహన్ తెలిపారు. సోమవారం



రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన గోవూర్ పవన్ కు ఇటీవల అనారోగ్యానికి గురికావడం తో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 32 వేల రూపాయలు తో పాటు మరో చెక్కు కూడా మంజూరైనట్లు వారు తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషి చేసినటువంటి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సాయినాథ్, కాంగ్రెస్ యూత్ మాజీ ఉపాధ్యక్షులు లవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తలు, నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య బోధన్**

మార్చ్ 24వ తేదీ సోమవారం ఆశ వర్కర్ల చలో హైదరాబాద్ కమిషనరేట్ ధర్నా సందర్భంగా ఆశా కార్యకర్తలను నాయకులను




ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యే.శాల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశ వర్కర్లకు కనీసం నెలకు 18 వేల ఫిక్స్ వేతనం చేయాలి ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేయాలన్నారు. అందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి ఏఎన్ఎంలుగా నియమించాలని, పెండిరగులో ఉన్న వేతనాలు ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలన్నారు. కానీ వాటిని పక్కనపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధంగానే ఈ రోజున కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలాగే చేస్తా ఉన్నదని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. అరెస్టు అయిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అనిత, బాలమని, కళ్యాణి, వీఆర్ఏలు ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.